శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 21, ప్రభాతవార్త** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం.ఏపి.జివోవి.ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చును. ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు అవకాశాన్ని వినియోగించుకొని సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఎంఆర్‌పిఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.పలువర్గాల వారు వారికి సంఘీబావం తెలిపారు.

## పల్స్ పోలియోను విజయవంతంగా నిర్వహించండి

- కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త - వైద్యం** పోలియో మహమ్మారిని శాశ్వతంగా నిర్మూలించేందుకు చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరులోని సర్వజన వైద్యశాల చిన్న పిల్లల విభాగం వద్ద ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో డీఎలండ్‌హెచ్‌ఓ వి.సుజాతతో కలిసి ఆయన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్స్ పోలియో విజయవంతంగా నిర్వహించి పోలియో మహమ్మారిని శాశ్వతంగా నిర్మూలించేందుకు అధికార యంత్రాంగం అంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం నుండి మూడు రోజుల పాటు జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో అవకాశం ఉన్న ఏ ప్రాంతంలోనైనా చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కమిషనర్ సూచించారు. నగర పాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ కనకాద్రి, డీఐఓ డాక్టర్ ఉమామహేశ్వరి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరక్టర్ హేనా సుజన్, వైద్యులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో పరిశీలన



**నెల్లూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త వైద్యం** జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం అమలు తీరును పరిశీలించేందుకు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ నుంచి పల్స్ పోలియో మానిటరింగ్ అధికారిగా నియమించిన ఏపీ సాక్స్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వై. కామేశ్వర్ ప్రసాద్ ఆదివారం తొలి రోజు నెల్లూరు నగరంలోని పలు పల్స్ పోలియో బూత్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి, సిబ్బందీ పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న తీరుని నిశితంగా గమనించి పలు సూచన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఐదు సంవత్సరము లోపు పిల్లలందరికీ వారి తల్లిదండ్రులు మొదటి రోజే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్స్ పోలియో బూత్ లలో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత భారత దేశ నిర్మాణానికి సహకరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# దిగజారుడు రాజకీయాలకు కేరాఫ్ వైఎస్ఆర్సిపి

- కార్పొరేట్లను వైసీపీ నేతలు బెదిరించి భయపెట్టే ప్రయత్నం చేశారు
- వైయస్ఆర్సీపీ తీరు మారకుంటే భవిష్యత్తులో ఆ 11 సీట్లు కూడా రావంటు వెల్లడి
- నెల్లూరులో ఎన్టీఆర్ సుజలం సఫలం
- నగరంలోని పలు డివిజన్లో ఎన్టీఆర్ సుజల సురక్షిత వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మంత్రి నారాయణ
- డివిజన్ కు విచ్చేసిన మంత్రికి ఘనంగా స్వాగతం పలికిన స్థానిక ప్రజలు ,టిడిపి నేతలు
- కూటమి ప్రభుత్వంలో 2 రూపాయలకే 20 లీటర్ల సురక్షిత మంచినీరు అందిస్తున్నాం
- నెల్లూరును రోల్ మోడల్ గా మారుస్తా మంత్రి
- గత వైసీపీ ప్రభుత్వం మంచినీటి పథకాలను పూర్తిగా నిర్వీర్యం చేపిందని మండిపాటు



**నెల్లూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త-వైద్యం :** వైఎస్సార్సీపీ దిగజారుడు రాజకీయాలకు కేరాఫ్ అని.. టిడిపిలోకి వచ్చి ఉన్న కార్పొరేటర్లను తీసుకెళ్లి తాడేపల్లిలో కండువాలు వేయించిన ఘనత ఆ పార్టీకే దక్కుతుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.. కార్పొరేషన్ లో బలం లేకపోయినా వైఎస్సార్ సీపీకి గిల్లికజ్జాలకు దిగిందన్నారు.. మా బలం ఎంతో చూడమని రెచ్చగొట్టారని.. మాకు 41 మంది కార్పొరేటర్ల సంపూర్ణ మద్దతు ఉందన్నారు ...కార్పొరేటర్లను వైఎస్సార్సీపి నేతలు బెదిరించి భయపెట్టే ప్రయత్నం చేశారని ఆయన మండిపడ్డారు.. వాళ్ళ కవ్వింపు ధరణితో మా నాయకులు జాగ్రత్త పడ్డారన్నారు... క్యాంపులు పెట్టాల్సిన అవసరం మాకు లేదన్నారు . వైఎస్సార్ సీపీ తీరు మారకుంటే భవిష్యత్తులో 11 సీట్లు కూడా రావని మంత్రి నారాయణ తెలిపారు.ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు..నెల్లూరు నగరంలో పలు డివిజన్లలో మంత్రి పర్యటించారు .డివిజన్ కు వచ్చిన మంత్రి నారాయణకు స్థానిక ప్రజలు టిడిపి నేతలు ఘన స్వాగతం పలికారు..అనంతరం 16వ డివిజన్ ఆదిత్య నగర్ వాటర్ ట్యాంక్ దగ్గర,15వ డివిజన్ చిన్న మసీదు సెంటర్ వద్ద,8వ డివిజన్ రెబల పార్క్ వద్ద..6వ డివిజన్ పప్పుల విధి వాటర్ ట్యాంక్ దగ్గర,5వ డివిజన్ అహ్మద్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద,5వ డివిజన్ వైకుంఠ పురం అంగన్ వాడి స్కూల్ వద్ద ఎన్టీఆర్ సుజల వాటర్ ప్లాంట్ లను మంత్రి ప్రారంభించారు..ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడరు.. నెల్లూరులో ఇప్పటికే 15 ఎన్టీఆర్ సుజల వాటర్ ప్లాంట్ ను పూర్తి చేసి ప్రజలకు సురక్షిత మంచినీళ్ల అందిస్తున్నామని ..ఈ రోజు మరో ఆరు వాటర్ ప్లాంట్ ను ప్రారంభించామన్నారు.. మరో నాలుగు సుజల వాటర్ ప్లాంట్లు కూడా సిద్ధంగా ఉన్నాయని.. మరో 10 అండర్ ప్రాసెస్ లో ఉన్నాయన్నారు.. గత వైసీపీ ప్రభుత్వం మంచినీటి పథకాలను పూర్తిగా నిర్వీర్యం చేపిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్ ,ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ ,మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి ,టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు ,పబ్లిక్ హెల్త్ ,ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు .

## "అగ్ని జ్వాలాలు ప్రజ్వలిల్లేలా"

కలువాయమ్మ తల్లి సన్నిధిలో దేవదేవి మూలమంత్ర హోమం

సేవ్‌ది కలువాయి అంటు ప్రార్ధనలు



**కలువాయి డిసెంబర్ 21 ప్రభాతవార్త** కలువాయి మండలాన్ని ఆత్మకూరు డివిజన్‌లో ఉంచి నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని తిరుపతి జిల్లా వద్దు నెల్లూరు జిల్లా ముద్దు అనే నినాదంతో కలువాయి మండలంలో సాగుతున్న పోరాటానికి మాన ప్రయత్నంతోపాటు భగవతానుగ్రహం తోడుకాలన్న ఉద్దేశంతో కలువాయి గ్రామ దేవత శ్రీ కలువాయమ్మ సన్నిధి నందు ఆదివారం జెఏసి ఆద్వర్యంలో మండల సర్వజన సంకల సిద్ధికోసం శ్రీ దేవదేవి హోమాన్ని "అగ్ని జ్వాలాలు ప్రజ్వలిల్లేలా" వేద పండితులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిర్వహించిన ఈకార్యక్రమానికి మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు,ప్రజలు పాల్గోని అమ్మవారిని వేడుకున్నారు.నిర్వహించన కార్యక్రమంలో భాగంగా గణపతి, నక్షత్ర ,నవగ్రహ,లక్ష్మీ,దేవి హోమం,శ్రీసూక్త హోమం,మహాంకాళి హోమం దుర్గా హోమం , గ్రామ దేవతల హోమం తోపాటు మృత్యుంజయ మూల మంత్ర హోమాలను నిర్వహించారు.అనంతరం పూర్ణాహుతి యగ్నేశ్వరుడికి సమర్పించగా కార్యక్రమంలో పాల్గోన్న భక్తులు అమ్మవారి నామస్మరణతో ప్రార్దిస్తు దర్శించుకున్నారు.ఈకార్యక్రమానికి చల్లా రఘురామిరెడ్డి, ఇందిరా, చాల్లా లక్ష్మీ ప్రసన్న, ప్రసాద్,దంపతులు సహకారం అందించారు.అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలతోపాటు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.అమ్మవారి సన్నిధిలో విశేషంగా నిర్వహించిన ఈకార్యక్రమంలో సేవ్ కలువాయి అంటు పాల్గోన్న భక్తులు నినాదాలు చేశారు.కలువాయమ్మ తల్లి కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలో కొనసాగేలా కరుణించు తల్లి అంటు నినాదాలు చేశారు.

### 13 వరోజు రిలే నిరాహారదీక్ష లో ఎంఆర్‌పిఎస్

సేవ్ కలువాయి నినాదంతో బస్టాండ్ కూడలి నందు రిలే నిరాహార దీక్ష 13 వ రోజుకు చేరగా ఎంఆర్‌పిఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.పలువర్గాల వారు వారికి సంఘీబావం తెలిపారు.




## నిష్ణాతులైన అధ్యాపకులే నారాయణ బలం

- విద్యార్థులతో గడపడం నాకెంతో ఆనందం
- ఈ స్థాయిలో మీ ముందు నిలబడడానికి కారణం డాక్టర్ పొంగూరు నారాయణ
- నారాయణ డే స్కాలర్స్ బైపీసీ క్యాంపస్ ఆత్మీయ సమావేశంలో వీబీఆర్



**నెల్లూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త- విద్య** నిష్ణాతులైన అధ్యాపకులే నారాయణ విద్యాసంస్థల బలమని వారి సహకారంతోనే విద్యాసంస్థలు గొప్ప స్థాయికి ఎదిగాయని నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్థానిక నారాయణ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన నారాయణ బైపీసీ డే స్కాలర్స్ ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందం సిబ్బంది విజయభాస్కర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణ విద్యా సంస్థల్లో అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్నారన్నారు. నారాయణ బలం అధ్యాపకులేనన్నారు. గత 30 ఏళ్లలో తాను సీనియర్ ఫ్యాకల్టీ అందరితో ప్రయాణించానన్నారు. ఇంతటి స్థాయికి చేరుకుని మీ ముందు నిలబడేందుకు విద్యాసంస్థల అధినేత నారాయణ కారణమన్నారు. తనకు విద్యార్థులతో ఇటువంటి ఆత్మీయ సమావేశాల్లో పాల్గొనడం ఆనందాన్నిస్తుందని చెప్పుకొచ్చారు. నేడు జరిగిన ఈ ఆత్మీయ సమావేశంలో గత ఏడాది నీట్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు పాల్గొని వారి అనుభవాలన ప్రస్తుత విద్యార్థులతో కలిసి పంచుకున్నారన్నారు. ఎంసెట్ ఫలితాలలో నారాయణ విద్యార్థులు గతంలో ఎన్నో అద్భుతాలు సృష్టించి మంచి ర్యాంకులు సాధించారని గుర్తు చేశారు. అలాగే నీట్ ప్రారంభం అయినప్పటి నుండి నారాయణ విద్యాసంస్థలు ప్రతి ఏడాది ర్యాంకుల సాధనలో ఉత్తమ ఫలితాలు సాధించమే కాకుండా జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించి ఎయిమ్స్, జిప్మర్ వంటి ప్రతిష్ఠాత్మకమైన కళాశాలలో సీట్లు సాధిస్తున్నారన్నారు. ఇందుకు నారాయణ మైక్రో షెడ్యూల్, స్టడీ మెటీరియల్, ఎర్ర్ ఎనాలసిస్ తదితర కార్యక్రమాలను న్విహించడమే కారణం అన్నారు. రానున్న 2026 నీట్ ఫలితాలలో విద్యార్థులు కష్టపడి చదువుకుని మంచి ర్యాంకులు సాధించాలని, నారాయణ విద్యాసంస్థల అన్ని బ్రాంచీల నుంచి మంచి ఫలితాలు అందిపుచ్చుకునే దిశగా అడుగులేయాలని అధ్యాపకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బైపీసీ క్యాంపస్ డీన్‌లు కోర్ డీన్‌లు, ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీద రవిచంద్రకు దేశం పార్టీ జిల్లా పగ్గాలు



**నెల్లూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్రను నియమిస్తూ ఆదివారం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అధ్యక్షుడిగా బీద రవిచంద్రను, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డిని నియమించారు. సుదీర్ఘకాలంగా పార్టీకి విశేష సేవలు అందించడంతో పాటు పార్టీ కష్ట కాలంలో కూడా పార్టీని వెంటబెట్టుకుని నడిపించడంతో పాటు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు సృష్టికర్త అయినటువంటి విచంద్రకు ముచ్చటగా మూడో సారి పార్టీ జిల్లా అధ్యక్ష, పదవిని అప్పచెప్పింది. గతంలో రెండు సార్లు జిల్లా పార్టీ అధ్యక్ష పదవి చేపట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా అన్ని వర్గాలను కలుపుకొని దిగ్విజయంగా నడిపినందుకు సరైన గుర్తింపుగా మళ్లీ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి అధిష్టానం కట్టబెట్టింది. ఎవరు ఊహించని రీతిలో చివరి వరకు అధ్యక్ష పదవికి పలువురు ప్రముఖుల పేర్లు వినిపించినప్పటికి పార్టీ జాతీయ అధ్యక్షుడు చేపట్టిన సర్వేలోఊ అభిప్రాయ సేకరణలోను రవిచంద్ర పేరే గట్టిగా వినపడింది. దీంతో ఆయనను అధిష్టానం వర్గం ఆదివారం పలుమార్లు సమీక్షించి ఎట్టకేలకు ఎంపిక చేశారు. గత మూడు రోజుల క్రితమే బీద రవిచంద్ర పేరును ఖరారు చేసినట్లు ఊహాగానాలు వచ్చినా అధిష్టాన వర్గం ఆదివారం తన నిర్ణయాన్ని అధికారికంగా వెల్లడించింది. ఇప్పటికే ఎమ్మెల్సీగా ఉన్న ఆయన కావలి నియోజకవర్గంలోని అల్లూరు మండం ఇస్కపల్లి గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందినవాడు. ఈయన సోదరుడు బీఎంఆర్ గ్రూపు సంస్థ అధినేత పారిశ్రామిక వేత్త బీదా మస్తాన్‌రావు రాజ్యసభకు ప్రాతినిద్యం వహిస్తున్నారు. బీద రవిచంద్రకు జిల్లా పార్టీ పగ్గాలు అప్పచెప్పడంతో ఆయన అనుచరులు సంబరాల్లో మునిగిలేలుతున్నారు.

## జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు ముగింపు





**నెల్లూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం** తిరుపతి లో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు ముగిం పు సందర్భంగా పాల్గొన్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ క్విజ్ పోటీలలో గెలుపొందిన నెల్లూరు విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. దక్షి ణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివశంకర్ ఐఏఎస్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమం లో డైరెక్టర్‌లు, చీఫ్ జనరల్ మేనేజర్స్, జనరల్ మేనేజర్స్ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ బాల చంద్ర, శ్రీధర్, లక్ష్మీ ్మ నారాయణ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డి ఆధ్వర్యంలో అంబరాన్నంటిన జగన్ జన్మదినోత్సవ సంబరాలు

- రక్తదాన శిబిరాలు,మొక్కల పంపిణీవంటి సేవా కార్యక్రమాలు
- నగరంలోని అన్నీ డివిజన్లలో ఘనంగా జగన్ జన్మదినోత్సవేడుకలు





**నెల్లూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక రాంమ్‌జీ నగర్‌లోని వైకాపా నగర కార్యాలయంలో వైకాపా నగర ఇన్‌చార్జ్, తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి , వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నగర నియోజకవర్గ కార్యకర్తలు, నాయకుల సమక్షంలో 54 కేజీల భారీ కేక్‌ను ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి కట్ చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. భారీ భాణా సంచా పేల్చి తమ అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేయగా సుమారు 280 మంది స్వచ్ఛందంగా ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. అలాగే రక్తదానం చేసిన వారికి మొక్కలను పంపిణీచేసి పర్యావరనాన్ని కాపాడాలని సూచించారు. కాగా ఈ రక్తదానశిబిరంలో కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి తనయుడు పర్వతరెడ్డి రాణా ప్రమోద్‌రెడ్డి ముందుగా రక్తదానం చేసి కార్యకర్తలకు మనోధైర్యాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి మాట్లాడుతు తమ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్ మెహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని నగరంలోని అన్నీ డివిజన్‌లలో పండుగ వాతావరణంలో జరుపుకోవటం సంతోషంగా ఉందన్నారు. అలాగే తన కార్యాలయంలో కార్యకర్తలు, నాయకుల సమక్షంలో బారీ కేక్ ను కట్‌చేయటం హర్షనీయని తెలిపారు. జగన్‌మీద ప్రేమతో సుమారు 280మంది కార్యకర్తలు, నాయకులు స్వచ్చందంగా రక్తదానం చేయటం గర్వకారణమన్నారు. రక్తదానం అంటే ఆపదలో ఉన్న మరో ముగ్గురికి ప్రాణదానం చేయటమే నని, అందరూ రక్తదానంపై అవగాహన పెంచుకొని రక్తదాతలుగా మారాలని కోరారు. తన తనయుడు కూడా రక్తదానం చేసి కొందరిలో నైనా స్పూర్తిని నింపటం మిక్కలి సంతోషంగా ఉందని తెలిపారు. రక్తదానం చేసిన అందరికి వియ్ లవ్ జగన్ పేరుతో పర్యావరణాన్ని కాపాడేందుకు మెక్కలను పంపిణీచేశామన్నారు. రాష్ట్రనికి రానున్న రోజుల్లో జగన్ ముఖ్యమంత్రి అవుతారిని, ఆశాభావం వ్యక్తంచేశారు. కూటమి ప్రభుత్వ పాలనలతో ప్రజలు విసిగిపోయారని, వైకాపా కి పూర్వవైభవం వస్తుందన్నారు. జగన్ జన్మదినోత్సవ వేడకలను విజయవంతం చేసిన అందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్పూర్తితో రానున్న కార్పోరేషన్ , లోకల్ ఎన్నికల్లో కార్యకర్తలు నాయకులు పనిచేసి పార్టీ జెండా రెపరెపలాడేలా చేయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అసమానతలను రూపుమాపేందుకే కమ్మునిస్టుపార్టీ ఆవిర్భావం

- పోరాటాతోనే హక్కుల సాధన సాధ్యం
- కట్టె కాలేవరకు కమ్యునిస్టుగానే కొనసాగుతా
- పేదలను కొట్టి ప్రయివేటు దారులకు పెడుతున్నారు
- కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తిన సిపిఐ జాతీయ నేత నారాయణ



**నెల్లూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త-విద్య** దున్నే వాడికే భూమి అనే నినాదంతో, సమాజంలో సామాజిక అనమానతలను రూపుమాపేందుకు 1920లో కమ్యునిస్టు పార్టీ(సిపిఐ) ఆవిర్భావం అయిందని ఆ పార్టీ జాతీయనేత కంకణాల నారాయన పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక స్టోన్‌హౌస్‌పేటలోని ఎస్‌బిఎస్ కళ్యాణ మండపంలో నిర్వహించిన రామరాజు పార్టీలో ఉంటూ కొనసాగించిన పోరాటాలపై రచించిన 57 సంవత్సరాల ఉద్యమ పదంలో నేను అనే పుస్తకావిష్కరణ కార్యక్రమంలో నారాయణ ముఖ్యఅతిధిగా పాల్గొని ఆవిష్కరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పేద ప్రజల గోంతుకగా ఉంటూ అనేక ఉద్యమాలు సాగించి పేదలను న్యాయం చేయటం జరిగిదన్నారు. పోరాటాలతోనే హక్కుల సాధన సాధ్యమౌతుందన్నారు. సమాజంలో అనమానతలను రూపుమాపేందుకు తమ వంతు ప్రయత్నంగా అనేక పోరాటాలు చేసి విజయం సాధించామన్నారు. తన సుధీర్గ కమ్యునిస్టు ప్రయానంలో అనేకమంది తనను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో పోల్చుతూ తానెందుకు ముఖ్యమంత్రిని కాలేందని ప్రశ్నించటం జరిగిందని అయితే కమ్యుస్టు పార్టీలో ఉండటమే తనకు ఇష్టమని, ఈ కట్టె కాలే వరకు కమ్యునిష్టుగానే కొనసాగటం తనకు మిక్కిలి ఇష్టమని చెప్పానన్నారు. తన దేహంముక్కలైనా దేశాన్ని ముక్కలు కానివ్వబోమని, కమ్యునిష్టుగా కొనసాగటమే తనకు గర్వకారణమన్నారు. సుదీర్గకాలం పాటు వివేకం వెంకమరాజు దంపతులు పార్టీలో సేవలు అందించారని, వారికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే వెంకమరాజు పార్టీలో కొనసాగించిన పోరాటాలను పుస్తకరూపంలో రచించటం భారత కమ్యునిస్టు పార్టీ ఆఫ్ ఇండియా శతవార్షికోత్సవాల్లో దీనిని ఆవిష్కరించుకోవటం పార్టీకి మరింత గౌరవాన్ని పెంచిందన్నారు. దేశ ప్రదాని మెదీ పేద ప్రజలను కొట్టి కార్పోరేట్ శక్తులకు ప్రజాధనం పెడుతున్నారన్నారు. పేదలకు ఇచ్చేందుకు సెంటు భూమి లేదని చెప్పే ప్రభుత్వాలు కార్పోరేట్ సంస్థలకు వందల ఎకరాల భూములను ఎలా కారుచౌగా ఇస్తున్నాయని ప్రశ్నించారు. వేల కోట్లరూపాలయ బ్యాంకు రుణాలను బడా బాబులకు మాఫీ చేసిన ఘనత కేంద్రంలోని మెదీ సర్కారకు మాత్రమే దక్కుతుందన్నారు. మెదీ అధికాంలోకి వచ్చక సుమారు 25 లక్షల కోట్లు సంపన్న వర్గాలకు పంచి పెట్టారని ఆరోపించారు. పేదప్రజలకు ఉపాధి హామీ కింద కేవలం 10లక్షల కోట్లు మాత్రమే ఖర్చు చేవారని ఎద్దేవా చేశారు. అనంతరం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతు పుస్కక ఆవిష్కరణ సభలో తాను పాలుపంచుకోవటం సంతోషంగా ఉందన్నారు. పార్టీలో గుమాస్తా గా ప్రస్తానం సాగించి 57 సంవత్సరాలు వివిధ బాధ్యలు స్వీకరించి నాయకులుగా ఎదిగిన వెంకమరాజు స్పూర్తిదాయులన్నారు. ఆయన సతీమని వివేకం శాంతమ్మ అండదండలతో వెంకటమరాజు సుధీర్గకాలం పార్టీలో పనిచేశారని కోనియాడారు. సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల నాగేంద్రసాయి, సీనియర్ నాయకులు పముజుల దశదరరామయ్య, సిపిఎం జిల్లా కార్యదిర్శ మూలం రమేష్, నాయకులు పార్థసారధి, దామా అంకయ్య, రాంబాబు, కిషోర్‌బాబు, వి.విజయలక్ష్మీ, వినోదిని తదితరులు పాల్గొన్నారు.

## వేదగిరి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించిన ఏపీ హైకోర్టు జడ్జి జస్టిస్ సురేష్‌రెడ్డి దంపతులు



**నెల్లూరు రూరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త** :మండలం నరసింహకొండపై వెలసిన ప్రసిద్ధ శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని ఆది వారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయ స్థానం గౌరవ న్యాయమూర్తి జస్టిస్ కె.సురేష్ రెడ్డి దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారిని, అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దేవస్థానానికి విచ్చేసిన న్యాయమూర్తి దంపతులకు ఆలయ ఆగమానుసారంగా అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ ముఖ్య అర్చకులు భాస్కరాచార్యులు, అర్చక స్వాములు మాధవగిరి కృష్ణమాచార్యులు, మాధవగిరి రాఘవాచార్యులు, మాధవగిరి అప్పలాచార్యులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి, ఛైర్మెన్ ఇందుపూరు అచ్యుత్ శంకరరెడ్డి పాల్గొని ఆలయ చరిత్ర, విశిష్టతలను న్యాయమూర్తి దంపతులకు వివరించారు. అనంతరం స్వామివారి ఆశీర్వాదం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ దర్శన కార్యక్రమంలో జిల్లా జడ్జి జి. శ్రీనివాస్, మొదటి అదనపు జిల్లా జడ్జి శ్రీమతి గీత, మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి యస్. శ్రీనివాస్, నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, రూరల్ సీఐ వేణు, ఎస్ఐ సుధీర్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే నెల్లూరు రైస్ మిల్లర్స్ అసోసియేషన్, నెల్లూరు క్యాన్సర్ ఆసుపత్రి కమిటీ అధ్యక్షులు యాలమూరు రంగయ్య నాయుడు, కృష్ణారెడ్డి, పమ్మిడి మల్లిఖార్జున నాయుడు, దేవస్థాన సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**కావలి,డిసెంబర్ 21 ప్రభాతవార్త** : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినే వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు కావలి నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సూచనలతో కావలి పట్టణంలోని వారి నివాసం వద్ద వైసిపి నాయకులు బారీ కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. రెడ్‌క్రాస్ నందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడారు. మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాయాంలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు సకాలంలో అందించడంతో పాటు వారి అభివృద్ధికి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యఓఉలు కనమర్లపూడి వెంకటనారాయణ, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షులు పందిటి కామరాజు, జడ్పిటిసి సభ్యులు జంపాని రాఘవులు, మాజీ ఎంపిపి పర్రిమహేశ్వరీ, వైసిపి నాయకులు నెల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి, కనపర్తి రాజశేఖర్ దేగ రామయ్య, షేక్ చెన్నయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రికి నల్లపరెడ్డి వితరణ

**- రూ. 25 వేలు విలువ చేసే గీజర్లు పంపిణీ**




**కోవూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త** : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 53వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పీఏసీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి రూ. 25 వేలు విలువ చేసే రెండు గీజర్లను ఆదివారం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సలావుద్దీన్‌కి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ సామాజిక సేవ చేయడంలో నల్లపరెడ్లకు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. గతంలో కూడా ఈ ఆస్పత్రికి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా 3 ఏసీలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇవే కాక ఎన్నో గుప్త దానాలు చేసిన ఘనత వారిలో ఉందన్నారు. ఈ కార్యమంల "వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి"వైసీపీ జిల్లా రైతు అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, మాజీ ఛైర్మన్ నీలపరెడ్డి ప్రసాద్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి మారంరెడ్డి వినయ్‌కుమార్‌రెడ్డి, గండవరపు వసంత్‌కుమార్‌రెడ్డి, ప్రసాద్ జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఇనమడుగు సర్పంచ్ ప్రమీలమ్మ, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, రాజగోపాల్, లీగల్ సెల్ నేతలు శ్యామాచార్యులు, బి. చెంచురెడ్డి, శ్రీనివాసులురెడ్డి, బాలకృష్ణ, ఆదిరెడ్డి, యరటపల్లి మీరారెడ్డి, శివకుమార్‌రెడ్డి, అంజన్‌రావు, చిరంజీవి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**– రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ**

మాజీ ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం మండల వైసీపీ ఆధ్వర్యంలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. మాజీ ముఖ్యమంత్రి 53వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఈ సందర్భంగా నేతలు తెలిపారు.

## 5 ఏళ్ల లోపు పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు



**నెల్లూరు రూరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త** : 5 ఏళ్ల లోపు పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆదేశాల మేరకు, ఈ రోజు డిసెంబర్ 21న 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పల్స్ పోలియో చుక్కలు వేయిస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి నరసింహ గిరి , 25వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు బి. శేషు యాదవ్ , 25వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు కుడుములు సురేష్ , 61వ బూత్ కన్వీనర్ దొడ్డక రమేష్ యాదవ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నాయకులు మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యం విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలకు ప్రజల సంపూర్ణ సహకారం అవసరమని తెలిపారు.

## నెల్లూరు రూరల్‌లో వైసీపీకి వరుస షాకులు



**నెల్లూరు రూరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త** : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఆమంచర్ల పంచాయతీ పరిధిలోని అప్పయకండ్రిగ గ్రామానికి చెందిన వైసీపీ ముఖ్య నేత గుడి మస్తానయ్యతో పాటు, ఆమంచర్ల మాజీ ఎంపీటీసీ యల్లంపల్లి రత్నమ్మ వైసీపీకి రాజీనామా చేశారు. వారి వెంట అనేక మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీకి గుడ్‌బై చెప్పడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నేటి ఉదయం ఆమంచర్ల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో గుడి మస్తానయ్య, యల్లంపల్లి రత్నమ్మలతో పాటు అప్పయకండ్రిగ, స్వర్ణజ్యోతి నగర్, సేవజ్యోతి కాలనీ, మట్టెంపాడు, మన్నవరపాడు ప్రాంతాలకు చెందిన పలువురు వైసీపీ నాయకులు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, అందరం కలిసికట్టుగా ఒక్కతాటిపై నిలబడి ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. తనను నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో మరింత మంది నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, గెనెడి వెంకటేశ్వర్లు నాయుడు, మల్లినేని వేణు నాయుడు, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, వాకా వెంకటేశ్వర్లు, నీటిసంఘం అధ్యక్షులు వేమినేని మురళీధర్, దేగా గంగాధర్, మల్లినేని వెంకట రమణమ్మ, గుడి రఘురామయ్య, బాబు, శీనయ్య, ప్రవీణ్, అచ్చి పుట్టయ్య, ప్రసాద్, పూనూరు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డు నందు పల్స్‌పోలియా కార్యక్రమం



**కావలి,డిసెంబర్ 21 ప్రభాతవార్త** : కావలి పట్టణంలోని 10వ వార్డులో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి అదేశాల మేరకు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. పోలియో రహిత సమాజం కోసం 10వ వార్డు టిడిపి నాయకులు వల్లేరు వెంకట కిరణ్‌కుమార్ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియోచుక్కలు దగ్గరుండి వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్స్‌పోలియో సిబ్బంది, వార్డు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యాలయంలో ఘనంగా గంధం జన్మదిన వేడుకలు



**కావలి,డిసెంబర్ 21 ప్రభాతవార్త** : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కావలి 22వ వార్డు వైసిపి ఇన్‌చార్జ గంధం ప్రసన్నాంజనేయులు జన్మదిన వేడుకలు పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కారాయలయంలో ఆదివారం వైసిపి నాయకులు బారీ కేక్‌కట్‌చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని గంధం ప్రసన్నఆంజినేయులను దుశ్శాలువాలతో పూలమలతో ఘనంగా సత్కరించి కేకును తినిపించి జన్మదిన శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడారు. నా మీద అభిమానంతో నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మ్యాథ్య అబాకస్ పోటీల్లో ప్రగతి స్కూల్ ప్రతిభ



**విడవలూరు,డిసెంబర్ 21 ప్రభాతవార్త** : మండలం వావిళ్ళగ్రామంల ఉన్న ప్రగతి ఇంగ్లీస్‌మీడియం స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు నెల్లూరు సమంగళి పంక్షన్‌హాలులో జోనల్, జిల్లాస్థాయిలో 28పాఠశాలలకు జరిగిన మ్యాథ్య అబాకాస్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో కె.కుసుమార్ స్టార్ జూనియర్ లెవల్ 3, ఎ.శరన్యశ్రీ సీనియర్ లెవల్ 3కె జగదీష్, లెవల్ 5 ప్రథమసాథనం కైవాసం చేసుకొని రాష్ట్ర స్థాయి పోటీలకు నిలిచారు. అనంతరం నిర్వాహకులు చేతుల మీదుగా బహు మతులు అందుకొన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ప్రగతి స్కూల్ ప్రిన్సిపాల్ రాము అభినందించారు.

## చేజర్లలలో పల్స్ పోలియో కార్యక్రమం



**చేజర్ల డిసెంబర్ 21 ప్రభాతవార్త** : చేజర్ల పిహెచ్‌సి పరిధిలోని పల్స్ పోలియో 0.5 సంవత్సరాల లోపు పిల్లలు 2028 మందికి 1973 మంది పిల్లలకు పోలియో చుక్కలు ఆదివారం చేయడం జరిగింది. ఈకార్యక్రమం పిహెచ్‌సి పరిధిలో మూడు విభాగా లుగా విభజించి 34 పోలియో స్టేషన్స్ ఏర్పాటు చేశారు. 132 మంది సిబ్బందిని నియమించడం జరిగింది. హై రిస్క్ ఏరియాలను గుర్తించి వారికి మొబైల్ టీమ్ ద్వారా పోలియో చుక్కలు వేయడం జరిగింది. చేజర్ల మెయిన్ ప్రాథమిక పాఠశాలలో చిన్న పిల్లలకు పోలి యో చుక్కలు వేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపిపి రావి పెంచల రెడ్డి, కొలపనాయుడు పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అచ్చాల నారాయణరెడ్డి పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈకార్యక్రమంలో వైద్యధికారులు మోహతాబ్, అంశుదర్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## టెలీకాం ఉచిత నైపుణ్యం కోర్సులకు దరఖాస్తు చేసుకోండి

**కోవూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త** : బీఎస్‌ఎన్‌ఎల్ ఆధ్వర్యంలో యువతకు టెలికాం ఉచిత నైపుణ్యత శిక్షణ కోర్సులు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధికారులు తెలిపారు. 18 ఏళ్లు నిండిన నిరుద్యోగులు ఈ శిక్షణకు అర్హులని, కేంద్ర ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రధాన మంత్రి కౌశల్ వికాస యోజన పథకంలో భాగంగా ఐటీఐ పూర్తి చేసి డిప్లమా చివరి ఏడాది చదువుతున్న విద్యార్థులకు కూడా ఈ శిక్షణలో అవకాశం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో వైర్‌లెస్ టెక్నీషియన్, బ్రాడ్‌బాండ్ టెక్నీషియన్ ఆప్టికల్ ఫైబర్ స్పెషల్ టెక్నీషియన్‌లకు శిక్షణ ఉంటుందన్నారు. హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ బీఎస్‌ఎన్‌ఎల్ టెలికాం శిక్షణా కేంద్రంలో ఈ నెల 22 నుంచి శిక్షణ ప్రారంభం అవుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు ఆధార్, పాన్ విద్యార్హత, బ్యాంక్ పాస్ పుస్తకం , పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో శిక్షణా కేంద్రంలో సంప్రదించి రిజిస్టర్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఆర్‌టీటీసీ హైదరాబాద్ బీఎస్‌ఎన్‌ఎల్ వెబ్‌సైట్‌ను సంప్రదిచాలన్నారు.

## విల్సన్ ఆధ్వర్యంలో అకాడమీలు ముందుకు సాగాలి



**కావలి,డిసెంబర్ 21 ప్రభాతవార్త** : ఆర్‌డి విల్సన్(శరత్‌చంద్ర) ఆద్వర్యంలో రాష్ట్ర తెలుగు సంస్కృతం అకాడమీలు ముందుకు సాగాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. పట్టణంలోని దొడ్లమనోహర్‌రెడ్డి, నారాయణ కళ్యాణ మండపం నందు ఆదివారం ఏపి రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమీ ఛైర్మెన్ ఆర్‌డివిల్సన్ ఆత్మీయ అభినందన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే దగుమాటి పాల్గొని ఆర్‌డివిల్సన్‌ని దుశ్శాలవాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేకు బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. తెలుగు,సంస్కృత బాషల అభివృద్ధికి అకాడమీ చేస్తున్న సేవలు అభినందనీయమని ఆర్‌డి విల్సన్‌అకాడమీలకు మరింత వన్నె తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మెన్ పోతుగంటి అలేఖ్య బిజెపి నాయకులు గుండ్లుపల్లి భరత్‌కుమార్, కంచర్ల మురళీక్రిష్ణనాయుడు, బెల్లంకొండ మాల్యాద్రి, కుట్టుబోయిన బ్రహ్మానందం, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి- డాక్టర్ అఖిల



**దగదర్తి, డిసెంబర్ 21, ప్రభాతవార్త** : దగదర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతమైంది. దగదర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రాంగణంలో పోలియో నిర్మూలన లక్ష్యంగా పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ అఖిల హాజరై ఐదు సంవత్సరాల లోపు వయస్సు కలిగిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అఖిల మాట్లాడుతూ పోలియో వ్యాధి పిల్లల భవిష్యత్తును ప్రభావితం చేసే ప్రమాదకరమైన వ్యాధి అని, దీనిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా పోలియో చుక్కల కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని తెలిపారు. పోలియో చుక్కలు వేయడం వల్ల చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరిగి, శాశ్వత వికలాంగత్వంకు దారి తీసే పోలియో వ్యాధి నుంచి పూర్తి రక్షణ లభిస్తుందని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న పోలియో నిర్మూలన కార్యక్రమం ఎంతో ప్రాధాన్యత కలిగిందని, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా పోలియో చుక్కల కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. 98 శాతం లక్ష్యాన్ని చేరడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పోలియో రహిత మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**వింజమూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త** : వింజమూరు మండలం పోలియో రహిత మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు వైద్యాధికారి మురళిధర్ ఎంపీడీవో కే.శ్రీనివాస్‌రెడ్డి తెలుగుదేశం మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, సొసైటీ ఛైర్మన్ చల్ల వెంకటేశ్వర్లు యాదవ్, డిప్యూటీ ఎంపీడీవో కే.రామారావు తెలిపారు. ఆదివారం పల్స్ పోలియోను పురష్కరించుకుని ఆదివారం పట్టణంలో జరుగుతున్న పోలియో వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూమండలంలో 3956 మంది చిన్నారుల లక్ష్యంగా వారికి పోలియో చుక్కలు వేసేందుకు 46 బూత్‌లను ఏర్పాటు చేసినట్లు వారుతెలిపారు. వీటిలో 44 జనరల్ బూత్‌లు ఒకటి మొబైల్ బూత్ మరొకటి అత్యవసర బూతుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐదు రూట్లలో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యాక్సిన్ కార్యక్రమానికి వైద్య ఆరోగ్య సిబ్బంది అంగన్‌వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజున లక్ష్యాన్ని చేరుకుంటూ మిగిలిన చిన్నారులకు సోమవారం మంగళవారం ఇంటింటికి తిరిగి చుక్కలు వేస్తారు అన్నారు. పోలియో చుక్కల వలన చిన్నారుల జీవితం నిండుగా ఉండాలని మన రాష్ట్రం పోలియో రహిత ఆంధ్రప్రదేశ్‌గా చేయాలనే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సొసైటీచైర్మన్ గొంగటి రఘునాథరెడ్డి, సొసైటీ డైరెక్టర్ గని శ్రీనివాస నాయుడు, ఓం కారం బ్రహ్మయ్య, వైద్య ఆరోగ్య సిబ్బంది అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆర్‌డివిల్సన్‌ను సత్కరించిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు



**కావలి,డిసెంబర్ 21 ప్రభాతవార్త** : తెలుగు, సంస్కృత అకాడమి ఛైర్మెన్‌గా కావలి పట్టణానికి చెందిన ఆర్.విల్సన్ నియమితులైన శుభసందర్భంగా కావలి డిఎంఆర్ కళ్యాణమండపం నందు ఆదివారం మీకోసం సేవాసంస్థ అధ్యక్షులు రాయపాటి దిలీప్‌కుమార్ నేతృత్వంలో కావలి స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు ఎస్‌ఎ.ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో ఆయనను దుశ్శాలవాలత పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యమ్రకంలో వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు ఎంవి.ప్రసాద్‌రావు, మొఘల్‌సలీం, మొఘల్ శిరాజ్‌అహ్మద్‌బేగ్, దామ మధుసూదన్‌రావు, తోట వెంకటేశ్వర్లు, పొన్నగంటి మాధవి, సిహెచ్.శారద, పి.నాగమణి, ఎం.మాలకొండారెడ్డి, ఐ.సాయిప్రసాద్, ఎంవి,రమణయ్య, సయ్యద్ ఘనిబాష, వై.కిరణ్‌కుమార్, నందిపాటి రమేష్, ఎం.అజిత్‌బాబు, ఎం.సాయి ప్రసాద్, ఘంటసాల రామచంద్రయ్య, ఓ.మస్తానయ్య, సిహెచ్ ప్రభాకర్, ఎస్‌డి మహబూబ్‌బాషా, మురళిక్రిష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ గిరిజన కాలనీ పరిశీలన



**కొడవలూరు,డిసెంబర్ 21 ప్రభాతవార్త** : మండలంలోని ఎన్‌టిఆర్ నగర్, మానేగుం టపాడు గిరిజన కాలనీలో ప్రజలు ఇంటీవల కురి సిన వర్షాలకు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గిరిజనులు ఫిర్యాదులు అందజేయగా స్పందించిన హౌసింగ్ అధికారులు ఉరుస్తున్న ఇళ్ళను గుర్తించి నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మానేగుంటపాడు గ్రామంలో గిరిజనకాలనీలో మురికినీరు రోడ్డుపైకి రావడంతో దుర్వసన వెదజల్లి దోమలకు నిలయంగా మారింది. సంబందిత అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని స్థానిక గిరిజనులు కోరుతున్నారు.

## ఏడోవవార్డులో పోలియో చుక్కలు వేసిన షేక్ షకిలాబేగం



**బుచ్చి డిసెంబర్ 21 ప్రభాతవార్త** : పోలియో దినో త్సవం సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్ సెంట ర్‌లో ఏడోవార్డు కౌన్సిలర్ షేక్ షకిలాబేగం చిన్నారు లకు పోలియో చుక్కలు వేశారు. ఆమె మాట్లాడుతు పోలియో రహిత సమాజం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని చెప్పారు. మూడ నమ్మకాలు విడనాడి ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించాలని ఆమె సూచించా రు. ఈకార్యక్రమంలో వైసిపి డాక్టర్స్ విభాగం అద్యక్షులు డాక్టర్ అల్లాబక్ష, వైద్యసిబ్బంది పాల్గోన్నారు.

## పేదలకు చీరలు పంపీణి



**సంగం డిసెంబర్ 21 ప్రభాతవార్త** : సంగం మండలం మక్తాపురం గ్రామంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండలంలోని మక్తాపురం గ్రామంలోని గిరిజన కాలనీలో పేదవారికి క్రీం స్వచ్ఛంధ సేవా సంస్ద డైరక్టర్ తడిసిన ఇజ్రాయిలు చీరలు పంపీణి కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. తమ సంస్ద గత 20 సంవత్సరాలుగా ఈకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్య క్రమంలో సంఘ కాపరి పీటర్ సంఘస్తులు పాల్గోన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం ప్రభువు ఇచ్చిన వరం అని ఆయన పేర్కున్నారు.

## అల్లూరులో పల్స్‌పోలియో కార్యక్రమం



**అల్లూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త:** అల్లూరులో సుబ్బయ్యబడి ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో అల్లూరు మండల జనసేన అధ్యక్షుడు కార్తీక్‌శర్మ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్క లు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కత్తుల విజయకుమార్, చేవూరు సుబ్రహ్మణ్యం, కడప కేశవ, హెల్త్ వర్కర్లు, విద్యార్థులు పాల్గొ న్నా రు.

## నెల్లూరు రూరల్ వైసీపీకి వరుస షాక్‌లు.. 31వ డివిజన్ పూర్తిగా ఖాళీ!



**నెల్లూరు రూరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త** : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. 31వ డివిజన్‌లో వైసీపీ కీలక నేతలు ఒక్కసారిగా పార్టీకి రాజీ నామా చేయడంతో ఆ డివిజన్ వైసీపీకి పూర్తిగా ఖాళీ అయినట్లయ్యింది. ఏకొల్లు విజయ రామిరెడ్డి, చెన్నారెడ్డి జనార్దన్ రెడ్డి, చెన్నారెడ్డి హరి చంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, చిట్టిబొయిన మురళి, నాసిన మహేష్, మురళీ తదితర ప్రముఖ నాయకులు వైసీపీకి గుడ్‌బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో ఈ నేతలు అధికారికంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ కూటమిని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. రాబోయే సర్పంచ్, కార్పొరేటర్ ఎన్నికల్లో నూటికి నూరు శాతం అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ కూటమిని గెలిపించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి బహుమానంగా ఇస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ మార్గంలో పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంపై ప్రజలకు అపారమైన నమ్మకం ఉందని పేర్కొన్నారు.

## బోగోలులో పల్స్ పోలియో



**బిట్రగుంట డిసెంబర్ 21 ప్రభాతవార్త** : ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం జరిగింది. ఇబ్రహీం పేటలో మండల టీడీపీ కన్వీనర్ ఎం. నాగేశ్వరావు, కావలి ఎఎమ్ సి డైరెక్టర్ ఎల్. సుదీర్ బాబు, విశ్వనాధరావు పేట లో సర్పంచ్ గందూరి. మంజుల, బోగోలు లో నాగులవరం సొసైటీ అధ్యక్షులు చిలకపాటి. వెంకటేశ్వర్లు, పలు గ్రామాల్లో అధికారులు, అధికార పార్టీ నేతలు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేసారు. ఇంకను మిగిలిన పిల్లలకు 22,23తేదీలలో ఇంటిటీకి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని వైద్య అధికారులు పేర్కొన్నారు.

## పోలియో చుక్కలు వేసిన హాస్పటల్ డైరక్టర్ కోదండరామిరెడ్డి



**బుచ్చి డిసెంబర్ 21 ప్రభాతవార్త** : పోలియో దినోత్సవం సందర్బంగా బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని కోనేటిమిట్టలో హాస్పటల్ డైరక్టర్‌దొడ్ల కోదండరామిరెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి తల్లి 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్ప కుండా పోలియో చుక్కలు వేయించాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరు పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట వైద్యసిబ్బంది ఉన్నారు.

## పోలియో చుక్కలు వేసిన కౌన్సిలర్ ప్రమీలమ్మ



**బుచ్చి డిసెంబర్ 21 ప్రభాతవార్త** : పోలియో దినోత్సవం సంద ర్భంగా బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని 16 వవారు లో కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు .ఆమె మాట్లాడుతు ప్రతి తల్లి 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్ప కుండా పోలియో చుక్కలు వేయించాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరు పోలి యో రహిత సమాజంకోసం కృషి చేయాలని అన్నారు. ఆమె వెంట వైద్యసిబ్బంది ఉన్నారు.

## బోగోలులో మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**బిట్రగుంట డిసెంబర్ 21 ప్రభాతవార్త** : మండలకేంద్రమైన బోగోలులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినవేడుకలు ఆదివారం వైస్సార్సీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్బంగా కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించారు. మండల పార్టీ కన్వీనర్ ఎం. వీరరఘు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో 2029 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లోను, వచ్చే ఏడాది జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లోను పార్టీ విజయం సాధించాలని అందుకోసం పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నేతలు టి. రమణయ్య నాయుడు, పర్రి. అంకులయ్య, ఎంపీటీసీ ఎకె. సుందరరాజు, సర్పంచ్ లు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నేతల దుర్వినియోగం



**బిట్రగుంట డిసెంబర్ 21 ప్రభాతవార్త** : పంచాయతీ పారిశుధ్యం కోసం ఇచ్చినటువంటి ట్రాక్టర్ అధికార పార్టీ వాళ్ల పొలాలు దూన్నెం దుకు సొంత పనులకు ఉపయోగించుకోవడం ఎంతవరకు సమంజసం మరి ప్రజలు విమరి శ్సస్తున్నారు అధికారులు ఏం చేస్తున్నారో సమాధానం చెప్పాలి. ఈ చిత్రం ఎక్కడో కాదు బోగోలు మండలం నాగులవరం గ్రామపం చాయతీలోనిది ఇది ఒకటే కాదు ప్రభుత్వం వారు ఇచ్చిన ట్రాక్టర్లను అధికార పార్టీ వాళ్లు సొంత పనులకు ఉపయోగించుకుంటూ ఎంతవరకు సమంజసం అధికార పార్టీ నేతలే తెలియాలి అని గుసగుసలు వినిపిస్తున్నాయి

## కలువాయిలో పల్స్ పోలియో

కలువాయి డిసెంబర్ 21 ప్రభాతవార్త : కలువాయి పిహెచ్‌సి పరిధిలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియోలో 32 సెంటర్లలలో నిర్వహించగా 2228 మంది చిన్నారలకుగాను 20155 మందికి పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని నిర్వహించనట్లు డాక్టర్ విజయలక్ష్మీ డాక్టర్ రమ్యా తెలిపారు. నేడు ఇంటింటికి వెళ్లి చిన్నారులకు పల్స్ పోలియో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గోన్నారు.

# సాల్మాన్‌పురంలో అట్టహాసంగా జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

## పెద్దఎత్తున రక్తదాన శిబిరం



**బుచ్చి డిసెంబర్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని సాల్మాన్‌పురం గ్రామంలో వైసిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి,నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావు, అనీల్ పాల్గొన్నారు. ముందుగా దివంగతనేత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.అనంతరం జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో సాల్మాన్‌పురం నాయకులు మల్లు జయరామిరెడ్డి,మధు సన్నపరెడ్డి మాధవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, భూమిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆదినారాయణరెడ్డి, కె వరదారెడ్డి, రంగారెడ్డి, గట్టుపల్లి వెంకట సుబ్బారెడ్డి, వాసిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పాటూరు వెంకట సుబ్బారెడ్డి, పల్లి రవీచంద్రారెడ్డి, సన్నపరెడ్డి మహేష్‌రెడ్డి, మారంరెడ్డి క్రిష్టారెడ్డి, సురేష్‌రెడ్డి,సిహెచ్ చెంచురెడ్డి, ఎం పెంచలరెడ్డి, ఎస్.తిరుపాల్‌రెడ్డి,మల్లికార్జునరెడ్డి,మల్లు సుందరరామిరెడ్డి, ఎం,సుబ్బరామిరెడ్డి, ఎన్ సాంబశివారెడ్డి, డి సుధాకర్‌రెడ్డి, మారెళ్ళ పెంచలరెడ్డి, పి శేఖర్‌రెడ్డి ,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నిండు భవితకు రెండు చుక్కలు నేడు పల్స్ పోలియో కార్యక్రమం



**పొదలకూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** పోలియో మహమ్మారిని అంతమొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నాయి. చిన్నారుల నిండు జీవితానికి భరోసా ఇచ్చేందుకు పోలియో చుక్కలు వేయించనున్నాయి. జిల్లావ్యాప్తంగా 21న ఆదివారం జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనుంది. శనివారం మండలంలో మహమ్మదాపురం పీ.హెచ్.సీలో పల్స్ పోలియో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరసింహారావు మాట్లాడుతూ పొదలకూరు మండలంలోని 7706 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు కచ్చితంగా పోలియో చుక్కలు వేసేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. మండల వ్యాప్తంగా 70 పల్స్ పోలియో బూతులు, రెండు మొబైల్ బూత్‌లు, ఒక ట్రాన్సిట్ బూత్ ఏర్పాటు చేశామన్నారు. 293 సిబ్బంది పల్స్ పోలియో కార్యక్రమం పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ రిషిత, డాక్టర్ కావ్య, డాక్టర్ స్రవంతిలు పాల్గొన్నారు.

## మండలంలో పల్స్ పోలియో విజయవంతం





**కోవూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని ప్రాంతాల్లో ఆదివారం పల్స్ పోలియో పూర్తిస్థాయిలో విజయవంతం అయింది. మొత్తం మండలంలో 70 బూత్‌లకు గానూ 7432 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని నిర్ణయించగా.. 6932 మందికి చుక్కలు వేయడం జరిగింది. స్థానిక కోవూరు బిట్-1 ఆరోగ్య ఉప కేంద్రంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, వార్డు సభ్యులు అత్తిపల్లి అనూప్‌రెడ్డిలు పోలియో చుక్కలు వేశారు. స్థానిక ఇనమడుగు, పోతిరెడ్డిపాలెంపడుగుపాడు ప్రాంతాల్లో ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు జలజీవన్ మిషన్ డైరెక్టర్ విన్నకోట రాధాకృష్ణ, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అదేవిధంగా ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ నిరంజన్ పర్యవేక్షణలో ఉదయం నుంచే ఈ పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు.

## ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు




**కోవూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు కోవూరులోని వైసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జన్మదిన కేక్‌ను , యువ నేత మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో కట్ చేసి నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు రాష్ట్రంలో సుపరిపాలన , స్వర్ణయుగం జరిగిందన్నారు. నేరుగా తాడేపల్లి నుంచి వివిధ పథకాల రూపంలో ప్రజల ఖాతాల్లో నిధులు పడేవన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ముందుకు సాగిన ఏకైక నేత జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ ఏడు నెలల కూటమి పాలనలో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, నిత్యావసర ధరలు ఆకాశాన్నంటుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. మరలా ఈ రాష్ట్రానికి వైసీపీ ప్రభుత్వం రావడం ఖాయమని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు. 16 నెలలు జగన్‌మోహన్‌రెడ్డిని జైలులో బంధించినా ఎక్కడా కూడా తగ్గకుండా 3604 కిలోమీటర్లు పాదయాత్ర చేసి గత ఐదేళ్ల రాష్ట్రంలో సువర్ణపాలన అందించారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అన్నింటా వ్యతిరేకత మూటగట్టుకుందన్నారు. వలంటీర్ల వ్యవస్థలను తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వారికి పెద్ద మొత్తంలో జీతాలు పెంచుతామని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సంగతే పట్టించుకోలేదన్నారు. అనంతరం స్థానిక సాయిబాబా గుడిలో జగన్‌మోహన్‌రెడ్డి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోవైసీపీ జిల్లా రైతు అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి,మాజీ చైర్మన్ నీలపరెడ్డి ప్రసాద్‌రెడ్డి, మారంరెడ్డి వినయ్‌కుమార్‌రెడ్డి, గండవరపు వసంత్‌కుమార్‌రెడ్డి, ప్రసాద్ జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఇనమడుగు సర్పంచ్ ప్రమీలమ్మ, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, రాజగోపాల్, లీగల్ సెల్ నేతలు శ్యామాచార్యులు, బి. చెంచురెడ్డి, శ్రీనివాసులురెడ్డి, బాలకృష్ణ, ఆదిరెడ్డి, యరటపల్లి మీరారెడ్డి, శివకుమార్‌రెడ్డి, అంజన్‌రావు, చిరంజీవి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**భారీ కేక్ అందజేసిన ప్రవాసాంధ్రుడు** కోవూరు మండలంలోని కోవూరు, ఇనమడుగు ప్రాంతాల్లో ఆదివారం నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలకు 54 కేజీలు విలువ చేసే కేక్‌లను ప్రవాసాంధ్రుడు మారంరెడ్డి వినయ్‌కుమార్‌రెడ్డి అందజేశారు. ఈ యువకునికి జగన్‌మోహన్‌రెడ్డి అంటేనే పంచప్రాణాలు. ప్రత్యేకమైన అభిమానంతో ఈ భారీ కేక్‌ను అందజేసిన వినయ్‌కుమార్‌రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు అనూప్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## 91.1శాతం మంది పిల్లలకు పల్స్‌పోలియో



**కలిగిరి, డిసెంబర్ 21, ప్రభాతవార్త;** పల్స్‌పోలియో కార్యక్రమంలో బాగంగా ఆదివారం 91.1శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని కలిగిరి ప్రాథమిక వైద్యశాల డాక్టర్ బిజ్జం కుమారి తెలిపారు.ఆదివారం కలిగిరి మండలంలో 4229మంది చిన్నారులకుగాను 4152 మంది 0నుండి 5సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలతోపాటు ట్రైబుల్ ఏరియాల్లో సైతం చాలావరకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులకు, ఇతరులకు వైద్యాధికారి కృతజ్ఞతలు తెలిపారు.

## పిల్లలందరికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి



**సైదాపురం, డిసెంబర్ 21ప్రభాతవార్త** 0-5 ఏళ్లలోపు ఉన్న పిల్లలకు వారి తల్లి దండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఎంపీడీవో ఎంవీ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఊటుకూరు, సైదాపురం గ్రామాల్లో ఉన్న పల్స్ పోలియో బూత్‌లను ఆమె ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణపట్నంలో పల్స్ పోలియో కార్యక్రమం



**ముత్తుకూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త** మండలంలోని కృష్ణపట్నంలో పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు 0 నుంచి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేసారు. పోలియో రహిత సమాజం కోసం ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. మొదటి రోజు వేసుకోని పిల్లలకు ఈ నెల 22వ తేది సోమవారం ఇంటింటికి వచ్చి వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు విజయ, సునీత, శాంతి, మొలక రత్నమ్మ, పరమేశ్వరమ్మ, ఆశాలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## గంధ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న యువనాయకులు మాలేపాటి లోకేష్



**దగదర్తి, డిసెంబర్ 21, ప్రభాతవార్త** దగదర్తి మండలం రంగసముద్రం గ్రామంలో శనివారం రాత్రి జరిగినటువంటి గంధ మహోత్సవ కార్యక్రమానికి మత పెద్దల ఆహ్వానం మేరకు ముఖ్య అతిధులుగా దగదర్తి మండల టీడీపీ యువ నాయకులు మాలేపాటి లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాలేపాటి లోకేష్‌ను హిందూ ముస్లిం సోదరులు ఘనంగా స్వాగతించారు. మాలేపాటి సుబ్బానాయుడు వారసుడిగా తనదైన శైలిలో అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ సుబ్బానాయుడు లేని లోటుని తీర్చారు. అనంతరం గంధ మహోత్సవంలో పాల్గొని దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. వీరితో పాటు రంగ సముద్రం గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్

### సమాజంలో గౌరవంగా జీవించేందుకు మార్గదర్శనం



**తోటపల్లి గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలంటే ప్రవర్తనలో మార్పు తప్పనిసరి అని కృష్ణపట్నం పోర్టు సీఐ రవి నాయక్ స్పష్టం చేశారు. ఆదివారం తోటపల్లి గూడూరు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన రౌడీ మేళ సందర్భంగా రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తప్పిదాల నుంచి బయటపడి సత్ప్రవర్తనతో జీవించే వారికి పోలీసు శాఖ సహకారంగా ఉంటుందన్నారు. మంచి ప్రవర్తన చూపుతూ చట్టానికి లోబడి జీవించే 60 సంవత్సరాలు దాటిన వృద్ధుల విషయంలో రౌడీషీట్లు తొలగించే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. నేర ప్రవృత్తికి దూరంగా ఉండి కుటుంబం, సమాజం గౌరవించే జీవితాన్ని నిర్మించుకోవాలని రౌడీషీటర్లకు సూచించారు. చిన్న తప్పులు భవిష్యత్తును దెబ్బతీయవచ్చని హెచ్చరిస్తూ, మారిన జీవన విధానం మాత్రమే శాశ్వత పరిష్కారమని అన్నారు. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో ఎస్సై వీరేంద్ర బాబు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. వివిధ కేసుల్లోరౌడీషీట్లలో ఉన్న వ్యక్తులు హాజరై పోలీసుల సూచనలను శ్రద్ధగా విన్నారు. ఈ మేళా ద్వారా సమాజంలో మార్పు దిశగా ముందడుగు వేయాలన్నదే లక్ష్యమని పోలీసులు తెలిపారు.

## ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



**తోటపల్లి గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త** మండలంలోని ఈదూరు గ్రామంలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైయస్సార్సీపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి గుండాల వంశీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వైయస్సార్సీపి యువత బాణాసంచాలు కాల్చుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని సంబరాలు జరిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ వైకాపా నేత, మాజీ మండల కన్వీనర్ టంగుటూరు పద్మనాభరెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన పద్మనాభ రెడ్డి మాట్లాడుతూ జననేతగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నేతలు ఉప్పల పరమేష్ గౌడ్, గోనెల వినోద్, గోడ సురేష్, ఇనకళ్ల వేణుగోపాల్, సుకుమార్, అశోక్, జావిద్, మన్నవరపు బాబు, వగ్గు ప్రతాప్, కరుణాకర్, సుదీర్, మధు, అరవ రాజేష్, కాయల ఏసోబు, చరణ్, సందీప్, కార్తీక్, నంగా శీనయ్య, ప్రసాద్, వెంకటేష్, వేణు, వెంకటశేషయ్యతో పాటు వైయస్సార్సీపి యువత, స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేగవంతంగా పూడికతీత పనులు

**వింజమూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త** వింజమూరు పంచాయతీ పరిధిలోని సిద్దార్థ నగర్ నందలి మురుగు కాలువ పూడిక తీత పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఆదివారం ఎంపీడీవో కే.శ్రీనివాస్ రెడ్డి , సర్పంచ్ ఎన్.సుజనా, డిప్యూటీ ఎంపీడీవో కే.రామారావులు పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మురుగు కాలువల పూడి పోవడం వలన మురుగునీరు సక్రమంగా పోకపోవడంతో నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందుతాయని దాంతో గ్రామస్తులకు అసౌకర్యంగా ఏర్పడుతుందన్నారు. అందుచేత మురుగు కాలువ పూడిక తీత పనులను చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కాలువకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతానికి నీరు నిల్వ లేకుండా చేసే విధంగా పూడికను తీయిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.రాయుడు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత హిందువులదే



**వింజమూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త** సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందని ఆర్ఎస్ఎస్ నెల్లూరు విభాగ కార్యకారిణి సభ్యులు బాలు సుబ్బారావు పేర్కొన్నారు. అయోధ్యలో రామ మందిర స్థాపన ఆర్ఎస్ఎస్ ఘనత అన్నారు. ఎంతో మంది దేశభక్తుల్ని తయారు చేసే కర్మాగారం ఆర్ఎస్ఎస్ అని అన్నారు. పంచ పరివర్తన పేరుతో సమాజంలో మార్పు తేవాలని ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తుందని అన్నారు. స్థానిక శ్రీశ్రీ వేద గాయత్రీ దేవి దేవస్థానం నందు ఆదివారం ఉదయం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యజ్ఞం హోమము కార్యక్రమాలు నిర్వహించి హిందూ సమ్మేళనం జరిగింది. ఈ హిందూ సమ్మేళనంలో వింజమూరు గ్రామంలో ని ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట స్వామీజీ శ్రీశ్రీ రామాయణం మహేష్, ఆనంద స్వామీజీ పాల్గొని పిల్లలకు తల్లులు చిన్నతనం నుంచే భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఆచారల పట్ల అవగాహన కలిగించాలన్నారు. ఎంపీడీవో శ్రీనివాస రెడ్డి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం హిందువుల ఐక్యతకు నిదర్శనం అన్నారు. ఇంకా దేవస్థాన ధర్మకర్త మద్దూరు గోపాల్‌రెడ్డి రోజు హిందూ శక్తి బయటపడింది అన్నారు. పులిచెర్ల నారాయణరెడ్డి వింజమూరులో ఇలాంటి కార్యక్రమాలు ముందు ఇంకా నిర్వహిస్తామని అన్నారు. తిప్పిరెడ్డి రామ తులసి చెవల మల్లేశ్వరి, ఆర్ఎస్ఎస్ నాయకులు కందల మధు, దండే మధు, రామచంద్రారెడ్డి, నాగేశ్వరరెడ్డి, మాధవరెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్‌పేర్‌కు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

**మర్రిపాడు, డిసెంబరు 21, ప్రభాతవార్త :** జిల్లా విద్యాశిక్షణా సంస్థ పల్లిపాడు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ పేర్ లో నందవరం మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి సైన్స్ పేర్‌కు ఎంపికయ్యారు. ఈపాఠశాలలో 8వ తరగతి చదవుతున్న పార్థు, బహరేజ్‌లు తయారు చేసిన మంకి గన్‌ప్రాజెక్ట్‌కు జిల్లా స్థాయిలో ప్రథమస్థానం లభించిందని ప్రిన్స్‌పాల్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌కు గైడ్ టీచర్‌గా వ్యవహరించిన సైన్స్ ఉపాధ్యాయులు రామశేషయ్య, పాఠశాల ఉపాధ్యాయులకు , విద్యార్థులకు ప్రిన్స్‌పాల్ అభినందనలు తెలిపారు.

## మర్లపూడిలో పల్స్ పోలియో కార్యక్రమం



**సైదాపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త** మర్లపూడి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు వైద్య సిబ్బంది పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు వరద బండి వెంకటేశ్వర్లురెడ్డి పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని వైద్య సిబ్బంది తెలిపారు.

## పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

**పాస్‌పోర్ట్ పోయినది**
ఆవుల చెర్మదమ్మ భర్త ఆవుల పెద్ద నాగరాజు శివాలయం వీధి, పొదలకూరు, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆం.ప్ర., పిన్-524345 అను నాకు సంబంధించిన నెంబరు R7881271 గల పాస్‌పోర్ట్ తేది: 17-12-2025 న పొదలకూరు పంచాయితీ బస్టాండ్ వద్ద జెరాక్స్ కొరకు వెళుతుండగా మార్గ మధ్యలో పోయినది.ఎవరికైనా దొరికిన యెడల క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు. Cell: 9963128599

**సైదాపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త** భవిష్యత్ తరాల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం మొదటి రోజు మండలంలో విజయవంతమైంది. మండల స్థాయి అధికారుల పర్యవేక్షణలో వైద్య సిబ్బంది, అంగన్ వాడీ సిబ్బంది గ్రామాల్లో పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాల లోపు వయస్సు కలిగిన చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సైదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1945 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసి 98శాతం పూర్తి చేశారు. అలాగే గిద్దలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 2047మంది చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి 98శాతం పూర్తి చేయడం జరిగిందని వైద్యాధికారులు తెలిపారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 21, ప్రభాతవార్త** ఆదివారం జాతీయ పోలియో చుక్కల పంపిణీ దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్, నెల్లూరు వారు, ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులకు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అలాగే నెల్లూరు నగర పాలక సంస్థ అధికారుల సూచనల మేరకు రోటరీ క్లబ్ నెల్లూరు సభ్యులందరు నగరంలోని సుమారు ఏడు పోలియో చుక్కల సెంటర్స్‌లో పాల్గొని, దశాబ్దాలుగా పోలియో నివారణ పట్ల రోటరీ సంస్థ యొక్క పోరాట పటిమను, ఈరోజు కూడా మరొక సారి ప్రదర్శించారు. ఈసందర్భంగా పలు సెంటర్స్ లో ఈరోజు సుమారు 1000 మంది చిన్నారులకు పోలియో నివారణ చుక్కలు వేయడం జరిగింది నెల్లూరు నగరములోని పుత్తా ఎస్టేట్, ఆత్మకూరు బస్టాండ్, గాంధీ బొమ్మ సెంటర్, వి.ఆర్.సి సెంటర్, ముత్తుకూరు గేట్ సెంటర్, మూడు చోట్ల ఆర్.టి.సి బస్టాండ్లలో, రోటరీ క్లబ్‌లలో జరిగిన పోలియో చుక్కల పంపిణీ రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ టి. ఉదయ భాస్కర్ రావు సెక్రటరీ కు. రవీంద్రనాథ్, సభ్యులు డి. భరత్ కుమార్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, కె ప్రతాప్ కుమార్ రెడ్డి, కె.వి సుబ్రహ్మణ్యం, నరేష్ చంద్రరెడ్డి, కె.మధుసూదన్ రావు, విశ్వేశ్వరరావు, అఖిలేష్ రెడ్డి, మల్లిఖార్జున్, రామ్ ప్రసాద్, విజయ రామిరెడ్డి, వెంకటేశ్వర్లు, కె.వి. సుబ్బారెడ్డి, సత్యనారాయణ తదితరుల. సాధువని రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు.

## వట్టికాళ్ల శీనయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



**దగదర్తి, డిసెంబర్ 21, ప్రభాతవార్త** దగదర్తి మండలం దామవరం పంచాయతీ నారాయణపురం గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ వట్టికాళ్ల శీనయ్య గుండెపోటుతో మృతి చెందడం పట్ల కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదివారం శీనయ్య నివాసానికి చేరుకుని ఆయన పార్థివ దేహాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. శీనయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శీనయ్య గ్రామాభివృద్ధికి అంకితమైన నాయకుడిగా, ప్రజల మన్ననలు పొందిన వ్యక్తిగా గుర్తుండిపోతారని అన్నారు. ఆయన అకాల మరణం పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. శీనయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని శీనయ్యకు కన్నీటి నివాళులర్పించారు.

## సంక్షేమ సారధి-అభివృద్ధి వారధి ఘనంగా జగనన్న జన్మదినవేడుకలు

### - జిల్ల వైద్యశాలలో పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ



**ఆత్మకూరు ,డిసెంబరు21,ప్రభాతవార్త :** జగనన్న సంక్షేమ పథకాలు, సంక్షేమ పాలన ప్రతి ఇంటికి అందించారని ఆయన ఒక సంక్షేమ సారధి అని, రాష్ట్రానికి అవసరమైన అభివృద్ధిని చేపట్టారని ఆయన ఒక అభివృద్ధి వారధి అని వైసిపి నాయకులు పేర్కొన్నారు. వైసిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆత్మకూరులోని మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సి.హెచ్.ఆదిశేషయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు తదితరులు కేక్‌కట్‌చేసి నాయకులు, కార్యకర్తలకు అందించి సంబరాలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 21న వైఎస్ఆర్‌సిపి కుటుంబానికి పండుగ అని, మా నాయకుడు జగన్మోహన్‌రెడ్డి జన్మదినమని అది మా అందరికి పండుగ దినమన్నారు.నిరంతరం పేద ప్రజల కోసం ఆలోచించే వ్యక్తి జగన్మోహన్‌రెడ్డిఅని, అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల్లో గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఆయన నిండునూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొన్నింటిని నిలిపివేసి కూటమి ప్రభుత్వం రాక్షసపాలన సాగిస్తోందని, మరికొన్నింటికి పేర్లు మార్చి అమలు చేస్తుందన్నారు. సంక్షేమ విప్లవం తీసుకొచ్చిన నాయకుడు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అని పేదవాడి మనసులో గూడుకట్టుకున్నారని, తమ ఇంట్లో మనిషిగా భావించి జగనన్నపుట్టిన రోజును జరుపుకుంటున్నామన్నారు. ఆయనకు ఎప్పుడు మంచి జరగాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు ఆంద్రా సుబ్బారెడ్డి, ఇందూరు సురేంద్రరెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, నందా ఓబులేశు, చెరుకూరు కామాక్షయ్యనాయుడు, తోడేటి మణి, కల్పనారెడ్డి, వెంగళరెడ్డి, కుందేళ్ళ వినోద్, జి.బాలఅంకయ్య, సుబ్రహ్మణ్యంరెడ్డి, వెంకటరెడ్డి,కేతా రవీంద్రారెడ్డి ,ఎండి ముజీబుల్లా, జనార్ధన్‌రెడ్డి,శ్రీనివాసులు, సురేష్‌యాదవ్, సయ్యద్ జమ్రు, బత్తిన నారాయణరెడ్డి, షేక్ రహీం, మాలకొండయ్య, పెంచలయ్య, ప్రకాష్,దాడి శ్రీనివాసులునాయుడు , హరిబాబు, ఖాసింఖాన్, మద్దాలి సతీష్, కలాం, మస్తాన్‌లి, ఖాదర్‌మస్తాన్, వెంకటసుబ్బారెడ్డి, మల్లిఖార్జున, రాజారెడ్డి, సర్పంచ్‌లు బొలిగర్ల వెంకటేశ్వర్లు, సూరం ప్రసాద్‌రెడ్డి, గడ్డం దిలీప్, కె.పద్మారెడ్డి, సురేష్‌యాదవ్, బాలచెన్నయ్య, వెంకటేష్, అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకాణి ఆధ్వర్యంలో ఘనంగా "జగనన్నకు" జన్మదిన వేడుకలు



**నెల్లూరు, డిసెంబరు 21, ప్రభా తవార్త :** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారీగా తరలివచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నుల నడుమ మాజీ ముఖ్య మంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అత్యంత అట్ట హాసంగా నిర్వహించిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణిగోవర్ధన్‌రెడ్డి. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ , రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, జగనన్న అభిమానులు భారీగా పాల్గొన్నారు. జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పేదలకు, చీరలు, దుప్పట్లు, గొడుగుల పంపిణీతో పాటు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కాకాణి పూజిత జగనన్న పుట్టినరోజును రాష్ట్రంలోని మహిళలు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకుంటున్నారు. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో, మాఅభిమానంతో వందేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ, జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు.

## పల్స్‌పోలియో కేంద్రాలను పరిశీలించిన ఎడిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ ఖాదర్‌వలి



**అనుమసముద్రంపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేట లోని పలు పల్స్ పోలియో కేంద్రాలను ఆది వారం జిల్లా అడిషనల్ డిఎం అండ్‌హెచ్‌ఒ ,లెప్రసీ అధికారి షేక్ ఖాదర్‌వలి పరిశీలించా రు. పల్స్ పోలియో వివరాలను ఆయా కేం ద్రాల వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకు న్నా రు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా లో 0నుండి5సంవత్సరాల వయసుగల పిల్ల లు 2,49,000మంది ఉన్నారని వీరందరికి పల్స్‌పోలియో చుక్కలు వేయడానికి ఏర్పాట్లు చేశామన్నారు. ఏఎస్‌పేట పిహెచ్‌సి పరిధిలో 2108 మంది పిల్లలున్నారని, 5గంటల వరకు 98శాతంం పూర్తయిందని , ఏఎస్‌పేటలో బస్టాండు సెంటర్, తెలుగుపాఠశాల, దర్గా ఆవరణలో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కేంద్రాలను పరిశీలించి వైద్య సబ్బంది ద్వారా వివరాలు తెలుసుకొని వారికి తగు సూచనలు చేశామన్నారు. ఈరోజు పోలియోచుక్కలు వేయించుకోని వారికి సోమవారం, మంగళవారం పోలియోచుక్కలు వేయించుకునే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో పిహెచ్‌సి డాక్టర్ లక్ష్మీనర్సింహస్వామి, వైద్య సిబ్బంది కిషోర్, రహమతున్నీసా, అంగన్‌వాడీ కార్యకర్తలు షాకీరా తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే



**బుచ్చి డిసెంబర్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు అరుంధతీయవాడలో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతు చిన్నారులకు పోలియో చుక్కలు కీలకమని అన్నారు. ఐదేళ్ళలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని ఆమె సూచించారు. ఈసందర్భంగా రూరల్ అధ్యక్షులు జగదీష్ ఘనస్వాగతం పలికారు. ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు జగనన్న కాలనీలలో ఇచ్చిన స్థలాలు వృద్ధాగా పడి ఉన్నాయని అన్నారు. వైసిపి హయాంలో ఉన్నవారికి ఇళ్ళ స్థలాలు ఇచ్చారని దాని వల్ల పేదవారికి ఇళ్ళ స్థలాలు దక్కకుండా పోయాయని విమర్శించారు. కాంట్రాక్టర్లు డబ్బులు తీసుకొని మోసం చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చే విషయంపై ఆలోచిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ప్రజల వద్ద ఆమె అర్జీలు స్వీకరిం చారు. తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ రంతులయ్య, బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సు ప్రజా మురళీ, కోడూరు కమలాకర్‌రెడ్డి, వంశీదర్‌రెడ్డి, మహేంద్ర, చంద్రమౌళి, పలువురు టిడిపినాయకు లు, జనసేననాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లాలోనే మూడు మండలాలు కొనసాగించాలి



**సైదాపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలోనే సైదాపురం, రాపూరు, కలువాయి మండలాలను కొనసాగించాలని జిల్లా సాధన జేఏసీ సభ్యులు తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలో చేస్తున్న రిలేనిరాహార దీక్ష ఆరో రోజుకు చేరుకుంది. జిల్లా జేఏసీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా పూలే టీచర్ ఫెడరేషన్ అధ్యక్షుడు కే.రవి మాట్లాడుతూ ఈ మూడు మండలాలను తిరుపతి జిల్లాలో విలీనం చేయకుండా నెల్లూరు జిల్లాలోనే యధావిధంగా కొనసాగించేందుకు ప్రభుత్వం జీవో వెల్లడించాలని తెలిపారు. 150 కిలో మీటర్ల దూరంలో ఉన్న తిరుపతి జిల్లాలో విలీనం చేయడంపై ప్రజలు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దయ్య, రత్నకుమార్, బాబురావు, రమణయ్య, చెంచయ్య, జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన వైస్ చైర్‌పర్సన్



**బుచ్చి డిసెంబర్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, కౌన్సిలర్ రహమత్ శాంతినగర్ ఏరియాలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతు కోవూరు శాసనసభ్యురాలు ఆదేశానుసారం పోలియో చుక్కలు కార్యక్రమాన్ని తమ ప్రాంతంలో ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు దస్తగిరి, పఠాన్ మహబూబ్‌భాషా, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు



**సైదాపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త** నిండు జీవితానికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు పిల్లలకు వేయించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని పల్స్ పోలియో జిల్లా ప్రత్యేకాధికారి హుస్సే నమ్మ తెలిపారు. మండల పరిధిలోని వేములచేడు గ్రామంలో నిర్వహించిన పోలియో బూత్ కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. చిన్న పిల్లలకు హుస్సే నమ్మ పోలియో చుక్కలువేశారు. మాట్లాడుతూ 0–5 ఏళ్లలోపు కలిగిన పిల్లలకు తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఆరోగ్య సిబ్బందిప్రతి ఇంటికి వెళ్లి ఈ మూడు రోజులు పాటు పిల్లలకు పోలియో చుక్కల వేయాలని ఆమె సూచిం చారు. ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## పోలియో చుక్కలు వేసిన పుట్టా దంపతులు



**బుచ్చి డిసెంబర్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో పోలియో దినోత్సవం సందర్భంగా జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశానుసారం చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు తమ బిడ్డలకు పోలియో చుక్కలువేయించాలని వారుసూచించారు. పోలియో రహిత దేశంగా తీర్చి దిద్దాలని అన్నారు. ఈకార్యక్రమంలో వారి వెంట వైద్యసిబ్బంది ఉన్నారు.

## పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : ఎమ్మెల్యే



**కావలి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పిలుపునిచ్చారు. కావలి ముసునూరు 15వ వార్డు జడ్పిహైస్కూల్ నందు ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమాన్ని కావలి ఆర్డీఓ వంశీక్రిష్ణ వైద్య అధికారులతో కలసి ఎమ్మెల్యే దగుమాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి మాట్లాడారు. ఐదుసంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలి యో వంటి వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రజలభాగస్వామ్యం ఎంతఅవసరమని తెలిపారు. పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, వైద్యులు, వైద్యసిబ్బంది, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల మధ్య గంధం పుట్టినరోజు వేడుకలు



**కావలి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :**కావలి పట్టణం నివాసులు, సంయుక్తసేవాసంస్థ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, నేలటూరి శివప్రసాద్‌రెడ్డిల జన్మదినం సందర్భంగా ఆదివారం కావలి తుఫాన్ నగర్‌లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థుల మధ్య ఘనంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ పుట్టినరోజు జరుపుకొంటున్న గంధం ప్రసన్నాంజనేయులు, నేలటూరి శివప్రసాద్‌రెడ్డిలు అడంబరాలు పోయి వృధా ఖర్చులు చేయకుండా పేద పిల్లల మధ్య పుట్టిన రోజు వేడుకను జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. వీరిద్దరూ సంయుక్త సేవాసంస్థ ప్రారంభించినప్పటి నుంచి నేటి వరకు సంస్థకు సహాయ సహకారాలు అందిస్తూ సంస్థకు చేయూతనిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారిని సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆ.వి.డి.ఎస్ వెంకటేశ్వర్లు, షేక్ హబూబ్‌బాషా, రామ్‌దుర్గ, ట్యూషన్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి ధ్యానమే మార్గం



**వింజమూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త** సంపూర్ణ ఆరోగ్యానికి ధ్యానమే మార్గమని ధ్యానం చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం వింజమూరులోని శ్రీ వేద వ్యాస వశిష్ట ధ్యాన మందిరం నందు జరిగిన ప్రపంచ ధ్యాన దినోత్సవంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధ్యానులను ఉద్దేశించి ఎమ్మెల్యే మా ట్లాడు తూ ధ్యానం దిన చర్యలో భాగమన్నారు. ధ్యానం చేయడం ద్వారా ఒత్తిడిని అధిగమించి అనారోగ్యాన్ని జయించవచ్చు అని తెలిపారు. అనంతరం శ్రీ వేద వ్యాస వశిష్ట ధ్యాన మందిరం నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ధ్యానులు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు, టీడీపీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డి, గణపం సుదర్శన్‌రెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, కరకాల నాగిరెడ్డి, ధ్యానులు తదితరులు ఉన్నారు.

## బీద రవిచంద్రకు కావలిలో మిన్నంటిన సంబరాలు



**కావలి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎంపికైన శుభసందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కావలి ఏఎంసి మాజీ ఛైర్మెన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్రల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఎంఎం బేకరీ సెంటర్ వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి సంబరాలు నిర్వహించడం జరిగింది. మిరిమిట్లు గొలిపే బాణసంచా ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ సిద్దాంతాలను నమ్మి పార్టీలో నమ్మకంగా పనిచేసిన బీద రవిచంద్రను టిడిపి జిల్లా అధ్యక్షులుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియమించడం జరిగిందని తెలిపారు. కొత్తతరం, పాతతరం టిడిపి నాయకులను కలుపకొని పోయి పదవిని సమర్తవంతంగా నిర్వర్తించగలరని మూడవసారి జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. మరో మాట మాట్లాడకుండా పదవిని స్వీకరించడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయి నుంచి ఈ స్థాయికి రావడానికి కారణం ఆయన నిబద్దతకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఎఎంసి ఛైర్మెన్ పోతుగంటి అలేఖ్య, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్, టిడిపి జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొట్ల గుంట శ్రీహరినాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమర్థతకు మరలా పట్టం

### - జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా చేజర్ల



**కోవూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శిగా చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డిని మరలా నియమిస్తూ ఈ మేరకు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆదేశాలు జారీ చేసింది. ప్రతిపక్షంలో ఉన్న ఐదు సంవత్సరాలు వెంకటేశ్వర్లురెడ్డి మొక్కవోనిదీక్షతో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా విశేషంగా కృషి చేశారు. గత మూడు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీనే నమ్ముకుంటూ పార్టీ కష్ట కాలంలో కూడా వెన్నంటే ఉంటూ పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. అటువంటి వ్యక్తికి మరలా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా పట్టం కట్టడం పట్ల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, సహచర మిత్రులు ప్రత్యేకంగా పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడా పోటీల్లో వశిష్ట ప్రతిభ



**కోవూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ స్థాయిలో అపుస్మా ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం మండలం రేబాల లోని సెయింట్ థామస్ పాఠశాల ఆవరణంలో జరిగిన క్రీడా పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచి పథకాలు సాధించి తమ పాఠశాల పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేశారని కరస్పాండెంట్ కె. రాధికారెడ్డి తెలిపారు. ఈ మేరకు పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. తమ విద్యార్థులు కేవలం విద్యారంగంలోనే కాకుండా క్రీడారంగంలో కూడా మంచి ప్రతిభను కనబరుస్తూ ముందుకు సాగుతున్నారు. షార్ట్‌పుట్‌లో పదవ తరగతి విద్యార్థి టి. నిఖిల్ ప్రధాన బహుమతి, లాంగ్ జంప్‌లో పదవ తరగతి విద్యార్థి నందకుమార్ మొదటి బహుమతి, వంద మీటర్ల పరుగు పందెంలో 7వ తరగతి విద్యార్థిని వై. లహరి ద్వితీయ బహుమతి, లాంగ్ జంప్ 6వ తరగతి విద్యార్థి ఎం. ప్రవీణ్ ద్వితీయ బహుమతి సాధించారన్నారు. విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయుల అంకితభావం, క్రీడా శిక్షణ తల్లిదండ్రుల నిరంతర సహకారం కీలకపాత్ర పోషించాయన్నారు. ఈఘనత మిగతా విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మదన్‌మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు మౌనిక, తదితరులు ఉన్నారు.

## ఇకనైనా మారండి



**కోవూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీలుగా , కేడీలుగా అనుమానితులు గా రికార్డులకెక్కిన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని సభ్య సమాజంలో కలిసిపో వాలనికోవూరు సీఐవి.సుధాకం రెడ్డి అన్నారు. కోవూరులోని పోలీస్‌స్టేషన్ ప్రాంగంలో ఆది వారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రౌడీమేళా కార్యక్రమం నిర్వహించారు. మాట్లాడుతూ ఈ విధంగా రికార్డులకెక్కిన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని సత్రవర్తనతో ముందుకు సాగాలన్నారు. లేనిపక్షంలో మీ జీవితం ఇంతేనని

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు, జనవరి 21 ప్రభాతవార్త–విద్య** నగరంలోని స్థానిక అనిల్ గార్డెన్స్‌లో జరిగిన వైకాపా మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షులు షేక్.సిద్దిక్ కుమార్తె వివాహ వేడుకల్లో వైకాపా నగర ఇన్‌చార్జ్, తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వైకాపా నేతలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైకాపా రూరల్ ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్‌రెడ్డి , పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 53వ డివిజన్‌లో ఘనంగా జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు, జనవరి 21 ప్రభాతవార్త–విద్య** నగరంలోనిస్థానిక 53వ డివిజన్ వెంకటేశ్వరపురంలో మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తనయుడు, కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ పర్వతరెడ్డి రాణా ప్రమోద్‌రెడ్డి పాల్గొని భారీ కేక్ ను కట్‌చేసి కార్యకర్తలకు, నాయకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాణా మాట్లాడుతు రానున్న రోజుల్లో వైకాపా అధికారంలోకి రావటం తద్యమన్నరు. జగన్ నిండు నూరేళ్ల సంతోషంగా ఉండాలని కోరుకు న్నారు. డివిజన్ నాయకులు వెంగల్‌రెడ్డి, శరత్, మస్తాన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జరిగిన నారాయణ ప్రీమియర్ లీగ్



**నెల్లూరు, జనవరి 21 ప్రభాతవార్త–విద్య** నెల్లూరు నగర పరిధిలోని ఆరు నారాయణ పాఠశాలలు కలిసి నారాయణ మెడికల్ కాలేజీ స్పోర్ట్స్ గ్రౌండ్ నందు ఆటల పోటీలను ఘనంగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఏజీఎం రమణారెడ్డి, క్లస్టర్ ప్రిన్సి పాల్ రఘురామ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, వారితో పాటు సీఐ వేణు విచ్చేసి తమ అనుభవాలను పంచి, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం మార్చి పాస్ట్‌తో ఆరం భించి, జిల్లా స్థాయి విద్యార్థులతో క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాం స్కృతిక నృత్య ప్రదర్శన, కరాటే విన్యాసాలు, లెజిమ్స్ ప్రదర్శన ఆకట్టుకున్నాయి. అనంతరం ఆటల పోటీ లు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా క్లస్టర్ ప్రిన్సిపాల్ రఘురామ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదు వుతో పాటుగా ఆటల పోటీలు నిర్వహించడం నారాయణ సంస్థలలో పరిపాటి అని తెలిపారు. పోటీలు పీఈటీ ఆర్అండ్‌డీ హెడ్ విగ్నేష్ నిర్వహించారు. కో ఆర్డినేటర్లు నాగరాజు, రాఘవరెడ్డి, ప్రిన్సిపాల్స్ ఇస్మాయిల్, లావణ్య, సతీష్, హరిత, గడియాన్, అల్తాఫ్, ఆరు బ్రాంచ్‌ల ఏవోలు, పీఈటీలు పాల్గొన్నారు.

## 2027 జమిలి ఎన్నికలు : మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి

### దామరమడుగులో అట్టహాసంగా జగనన్న జన్మదిన వేడుకలు



**బుచ్చి డిసెంబర్ 21 ప్రభాతవార్త** 2027లో దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు జరగనున్నట్లు మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగులో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎప్పుడు ఎన్నికలు వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. చంద్రబాబునాయుడు ఇవిఎంల ట్యాంపరింగ్ ద్వారా గెలిచారని విమర్శించారు. సంక్షేమపథకాలకు నిర్వహిచనం చెప్పిన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన రక్తదానం చేసిన యువతను అభినందిం చారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి ,రాష్ట్ర వైసిపి కార్యదర్శి చీరి చలపతిరావు, సీనియర్ నాయకులు అనీల్. రూరల్ అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు షేక్ షాహుల్, కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం, బిట్రగుంట ప్రమీలమ్మ, కంతా అనంతమ్మ, మోర్ల జయంతి, యానాదిరెడ్డి, కడివేటి శ్రీనివాసులురెడ్డి, అనూష్‌రెడ్డి ,దామరమడుగు నాయకులు మన్యం నాగేంద్ర, కళ్యాణ్, సమీర్, దస్తగిరి, పవిత్ర ,సురేఖ్, బుచ్చిరెడ్డిపాళెం నాయకులు బిట్రగుంట నారాయణ, నియోజకర్గం డాక్టర్స్ విభాగం అధ్యక్షులు డాక్టర్ అల్లాబక్షు, పిడుగు మధు, మోర్ల భరత్, తేజా తదితరులు పాల్గొన్నారు.

## నిష్ణాతులైన అధ్యాపకులే నారాయణ బలం

- విద్యార్థులతో గడపడం నాకెంతో ఆనందం
- ఈ స్థాయిలో మీ ముందు నిలబడడానికి కారణం డాక్టర్ పొంగూరు నారాయణ
- నారాయణ డే స్కాలర్స్ బైపీసీ క్యాంపస్ ఆత్మీయ సమావేశంలో వీబీఆర్



**నెల్లూరు, జనవరి21 ప్రభాతవార్త–విద్య** నిష్ణాతులైన అధ్యాపకులే నారాయణ విద్యాసంస్థల బలమని వారి సహకారంతోనే విద్యాసంస్థలు గొప్పస్థాయికి ఎదిగాయని నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్థానిక నారాయణ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన నారాయణ బైసీసీ డే స్కాలర్స్ ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందం సిబ్బంది విజయభాస్కర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణ విద్యా సంస్థల్లో అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్నారన్నారు. నారాయణ బలం అధ్యాపకులేనన్నారు. గత 30 ఏళ్లలో తాను సీనియర్ ఫ్యాకల్టీ అందరితో ప్రయాణించానన్నారు. ఇంతటి స్థాయికి చేరుకుని మీ ముందు నిలబడేందుకు విద్యాసంస్థల అధినేత నారాయణ కారణమన్నారు. తనకు విద్యార్థులతో ఇటువంటి ఆత్మీయ సమావేశాల్లో పాల్గొనడం ఆనందాన్నిస్తుందని చెప్పుకొచ్చారు. నేడు జరిగిన ఈ ఆత్మీయ సమావేశంలో గత ఏడాది నీట్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు పాల్గొని వారి అనుభవాలన ప్రస్తుత విద్యార్థులతో కలిసి పంచుకున్నారన్నారు. ఎంసెట్ ఫలితాలలో నారాయణ విద్యార్థులు గతంలో ఎన్నో అద్భుతాలు సృష్టించి మంచి ర్యాంకులు సాధించారని గుర్తు చేశారు. అలాగే నీట్ ప్రారంభం అయినప్పటి నుండి నారాయణ విద్యాసంస్థలు ప్రతి ఏడాది ర్యాంకుల సాధనలో ఉత్తమ ఫలితాలు సాధించమే కాకుండా జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించి ఎయిమ్స్, జిప్మర్ వంటి ప్రతిష్ఠాత్మకమైన కళాశాలలో సీట్లు సాధిస్తున్నారన్నారు. ఇందుకు నారాయణ మైక్రో షెడ్యూల్, స్టడీ మెటీరియల్, ఎర్ర్ ఎనాలసిస్ తదితర కార్యక్రమాలను నిర్వహించడమే కారణం అన్నారు. రానున్న 2026 నీట్ ఫలితాలలో విద్యార్థులు కష్టపడి చదువుకుని మంచి ర్యాంకులు సాధించాలని, నారాయణ విద్యాసంస్థల అన్ని బ్రాంచీల నుంచి మంచి ఫలితాలు అందిపుచ్చుకునే దిశగా అడుగులేయాలని అధ్యాపకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బైపీసీ క్యాంపస్ డీన్‌లు కోర్ డీన్‌లు, ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికవర్ హాస్పిటల్స్ నెల్లూరు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

### నూకరాజు మదన్ కుమార్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా క్యాన్సర్ అవగాహన సదస్సు విజయవంతం




**నెల్లూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త –వైద్యం** ప్రజారోగ్యం పట్ల తమ నిబద్ధతను చాటుతూ, మెడికవర్ హాస్పిటల్స్, నెల్లూరు ఆధ్వర్యంలో నగరంలోని 18, 19, 20 డివిజన్ల టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి నూకరాజు మదన్ కుమార్‌రెడ్డి సహాయ సహకారాలతో నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని ఎంఆర్ బిల్డింగ్ నందు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం, క్యాన్సర్ అవగాహన సదస్సు విశేష స్పందన లభించింది. మదన్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరం ఉదయం 10గంటలకు ప్రారంభమైంది. ఈ శిబిరంలో మాగుంట లేఅవుట్ లెక్చరర్స్, గిలకబావి సంగం, అరవింద్ నగర్, పాత కాలవ కట్ట కాలనీ, పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరానికి మెడికవర్ హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ మేకల వెంకట సుధాకర్, సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ఆర్థస్కోపి, డాక్టర్ ఏం.జయరామ్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్, డాక్టర్ పి.విజయ్ కుమార్ సీనియర్ వైద్యుడు, మధుమేహ వ్యాధి నిపుణులు, డాక్టర్ ఎం.రమేష్‌బాబు కన్సల్టెంట్ సర్జికల్ అంకలాజిస్ట్ హాజరయ్యారు. శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఉచిత పరీక్షలు నిపుణులైన వైద్యులచే ఉచిత కన్సల్టేషన్లు అందించబడ్డాయి. క్యాన్సర్ అవగాహన సదస్సులో డాక్టర్ ఎం.రమేష్‌బాబు మాట్లాడుతూ జీవన శైలి మార్పులు, పొగాకు వినియోగం మానుకోవడం, సకలంలో స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్‌ను నివారించుకోవచ్చని, లేదా తొలి దశలోనే గుర్తించి విజయవంతంగా చికిత్స చేయవచ్చని వివరించారు. ప్రజల నుండి వచ్చిన అద్భుతమైన స్పందన పట్ల మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేసింది. భవిష్యత్తులో కూడా ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజలకు మరింత చేరువవుతామని హామీ ఇచ్చింది.

## ఇల్లు కాలిపోయిన బాధితులకు ఎమ్మెల్యే భరోసా



**వింజమూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త** ఇల్లు కాలిపోయి నిరాశ్రయులుగా మిగిలిపోయిన బాధితులకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కొండంత భరోసా కల్పించారు. వింజమూరు మండలం నల్లగొండ్ల ఎస్టీ కాలనీకి చెందిన పోలయ్య ఇల్లు శనివారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదివారంసాయంత్రం వారి నివాసం వద్దకు వెళ్లి బాధితులతో మాట్లాడి వారిని పరామర్శించారు. జరిగిన ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని టీడీపీ పార్టీ, నాయకులు నేను అందరం అండగా ఉంటామని భరోసా కల్పించారు. కాకర్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా తక్షణ ఆర్థిక సహాయంగా రూ.25వేల రూపాయలను అందజేశారు. అదే విధంగా వారికి ప్రభుత్వం ద్వారా రెండు కాలనీలను మంజూరు చేయించి ఇంటిని నిర్మించి ఇస్తామని తెలిపారు. అత్యవసరంగా ఉండేందుకు తాత్కాలిక ఇంటిని ఏర్పాటు చేయాలని నాయకులకు సూచించారు. అదే విధంగా కాలనీలో పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే అధికారులకు ఫోన్‌ద్వారా సమాచారం అందించి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. మండల కన్వీనర్ తిరుపాలురెడ్డి, మాజీ సర్పంచ్ పెంచల రెడ్డి, బి.సుబ్రహ్మణ్యం, ఓబుల్‌రెడ్డి, మురళి, అశోక్, శ్రీనివాసులురెడ్డి, వెంగళరావు, గూడా నవీన్, సుబ్బా రాయుడు, ధనిరెడ్డి సురేష్ తదితరులు ఉన్నారు.

## పోలియో చుక్కలు వేసిన ఆనం



**సంగం డిసెంబర్ 21 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి చిన్నారులకు పోలి యో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి తల్లి విధిగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని అన్నారు. వైద్య సిబ్బంది పోలియో చుక్కలు వేసేందుకు అందుబాటులో ఉన్నారని ఆయన తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ వెంకట రమణయ్య, ఎఎన్ఎం రాజమ్మ, అంగన్‌వాడీ వర్కర్ సుగుణ, ఎస్ఎంఎస్ చైర్మన్ డి .మల్లేశ్వరీ, ఆశా ఎం వాణి తదితరులు పాల్గొన్నారు.

## నిడుముసలిలో పల్స్‌పోలియోను ప్రారంభించిన దువ్వూరు



**ఇందుకూరుపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త** నిడు ముసలి గ్రామంలో గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిడుముసలి సర్పంచ్ దువ్వూరుపావని, దువ్వూరుమధుసూదన్‌రెడ్డిపాల్గొన్నారు. మైపాడు మెడికల్ ఆఫీసర్ రామ్‌రెడ్డిపాల్గొని ప్రారంభించారు.

వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు సిటీలో కల్చరల్, నెల్లూరు జిల్లాలోని వరికుంటపాడు, గుడ్లూరు, కొండాపురం, దుత్తలూరు రూరల్ మండలాలలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.
సెల్ నెం: 7675867756